


# రుక్కు-చిన్నచిక్కు

ముద్దా చిట్టిబాబు

కొత్తగా కాపరాని కొచ్చింది రుక్కు. ఇంకా ముక్కుపచ్చలారని పిల్ల. అశుమూ శుభమూ, మంచీచెడ్డా, ఇరుగూ పొరుగూ— ఏమీ తెలీవు.

రుక్కుకి వాళ్లవాళ్లు బొత్తిగా చదువు సంధ్యలు చెప్పించకపోలేదు. పత్రికల్లో కథలూ, డిటెక్టివ్ నవలలూ చదవగలదు. ఉత్తరాలొస్తే చదవగలదు. వాటికి జవాబులూ రాయగలదు. కనక పరవాలేదని గుండె నిబ్బరం చేసుకున్నారు, తల్లీ తండ్రీ.

ఇదివరకే ఓ రెండ్నెల్లు అత్తారింట్లో వుండి వచ్చింది గనక రుక్కుకి కాస్త బెరుకు తగ్గింది. మూడుముళ్ల బంధంతో తనని భార్యగా చేసుకున్న రావంటే బెదురు పోయింది. తనభర్త, తన సంసారం అనే యావ పుట్టింది. తన జీవితం ఇలాగే— ఈ అనురాగాలతో గడిస్తే చాలుననుకుంది. అంతకుమించి వెర్రిమొర్రి కోరికలేం కోరుకోలేదు. గంపెడేసి ఆశలు కడుపులో పెట్టుకోలేదు.

ఆడే పాడే యీడప్పుడు తన స్నేహితురాళ్లంతా ఎన్నెన్నో గాలిమేడలు కట్టేవాళ్లు. కారులేని మగాడ్నిగాని చేసుకోనంది, కాంతం. పెద్ద బంగళా, ఓ వంటమనిషీ, తనకీ మొగుడికీ తిరిగేందుకు ఓ స్కూటరూ కోరుకుంది—విశాల. గొప్ప డాక్టరునో, తప్పితే ఇంజినీర్నోగాని వొల్లనంది కమలం. ఏవేటో వాళ్ల పిచ్చిగాని, వాళ్ల కోరికలేమేనా తీరాయా?—ఊహుఁ—రుక్కు మాత్రం ఇలాంటివేం కోరలేదు. అమ్మా నాన్నా ఏ సంబంధం కుదిరిస్తే ఇదే చేసుకుంటానంది.

ఆ నాడే కాదు. ఈ నాడూ అంతే. తన నాథుడు పెద్ద ఆఫీసరు కాలేదని ఎన్నడూ విచారించలేదు. రెండు చేతులా సంపాదించటంలేదని కుమిలి పోలేదు. తనకి అవీ ఇవీ కొనలేదని దిగులుపడలేదు. కలిగినంతలో సంపారం ఒడుదుడుకులు లేకుండా జరిగితే చాలు ననుకుంది. భర్తని నొప్పించకుండా, తను మాట పడకుండా జీవితం హాయిగా గడిస్తే అదే పదివేలనుకుంది.

ఇప్పుడు రుక్కు మనస్సులో వున్న ఆరాటవల్లా ఒక్కటే—ఆఫీసుకి వెళ్లిన తన పతి దేవుడు ఎంతట ఇంటికి వస్తాడా?—అని.

* *

ప్రొద్దున్నే అతను లేవగానే కాఫీకలిపి ఇచ్చింది. స్నానానికి వేన్నీళ్లు తోడింది. మామిడికాయ పప్పూ, మెంతి మజ్జిగతో అన్నం పెట్టింది. మధ్యాన్నానికి కాస్తంత ఉప్మాచేసి పొట్లంకట్టి ఇచ్చింది.

రావు ఇంట్లో ఉన్నంతసేపూ కాస్త నవ్వుతూ లయినా మాటాడకపోయినా ఏదో మనిషికి మనిషితోడు ముంగిలాగా మాటాడ

కుండా వుండటం కొందరి స్వభావం అని సరిపెట్టుకుంది. ఆ మనిషికూడా అలా ఆఫీసుకు పోగానే రుక్కుకి అసలేం తోచలే. ఏపనిమీదికీ ధ్యాసపోలే. ఇల్లు అంతంత లేక పోయినా తనొక్కదానికీ ఏంతోస్తుంది?—రోజురోజల్లా—మళ్లీ రావు వచ్చేదాకా ఎలా గడపటం?— ఎలా గడవటం?— ఏమీ పాలుపోలే. వస్తూ వస్తూ ఊరినించి తెచ్చుకున్న పుస్తకాలు నాలుగు ముందేసుకు కూచుంది.

* * *

ఉసూరుమంటూ కూచున్న రుక్కు ఉలిక్కిపడింది. ఎదురుగా ఎవరో మునలమ్మ!— పిలిచినట్టు వచ్చి కూచుంది.

'ఎక్కడుంటున్నారు మామ్మగారూ, మీరూ?' అడిగింది, రుక్కు.

ఆవిడ పొరుగింటికి పొరుగింటావిడ. ఉండటం పొరుగునే అయినా ఆ వీధి భోగట్టాలన్నీ ఆవిడికి ఎప్పటికప్పుడు తాజాగా తెలుస్తూ వుంటాయ్. వాటిని అప్పటికప్పుడే ప్రసారం చేసేస్తుందావిడ. ఆవిడ నిర్వహించే ప్రసార విశేషాలలో భార్యాభర్తల్ని విడదీసే సంగతులుండవచ్చు. తల్లీ కూతుళ్లనీ, తండ్రీ కొడుకుల్నీ ఒకళ్ల నొకళ్లు నమ్మకుండాచేసే మెస్మరిజం ఉండవచ్చు. ఇంటికీ ఇంటికీ మధ్యన ఉన్నట్టుండి భగ్గుమనే ఇంద్రజాలం ఇమిడీ వుండొచ్చు. వాటన్నిటి సంగతికేం గాని, ఇప్పుడు రుక్కును ఆ కట్టిన సంగతి ఒక్కటే ఒక్కటి. అదీ ఓ పట్టాన నమ్మలేకపోయింది. మామ్మ చెబుతున్న ఒక్కొక్కమాటా వింటూంటే రుక్కు మొహం వెల వెల బోయింది.

'నా మాటమీద నమ్మకం లేకపోతే— నడూ మీ మేడమీదికి, చూపిస్తా'నంది మామ్మ.

ఇద్దరూ మేడమీదికి వెళ్లారు.

నిజమే!— అదిగో — అల్లదిగో— ఆ వీధిలో రంగులమేడ. మనకి సరిగ్గా ఎదర వరసలోనే వుంది. కలకల్లాడుతూ వుంది. జనం కిలకిల్లాడుతూ వున్నారు. ఇంకాస్త పరిశీలనగా చూడండి—కార్లూ, టాక్సీలూ వస్తున్నాయ్, వెళ్తున్నాయ్. రుక్కుకి నిజంగానే భయం వేసింది. కళ్లనిండా నీళ్లు నిండాయ్.

ఒక్కమారు రుక్కుని చూపింది మామ్మ.

'ఏం చెప్తావ్, వెర్రి పిల్లవు-ఏడవకు. తెలిసో తెలీకో నీ గొంతుకోశారు, మీ వాళ్లు నీ జాగర్తలో నువ్వుండు. అంతే ఎవరు చెప్పినా —'అంటూ మామ్మ గుమ్మం దిగింది.

సాయంత్రం ఆరయినా రావు ఇంటికి రాలే. వంట చేసుకుని కాసుక్కూచుంది, రుక్కు. ఇంతకీ లేదు. అంతకీ లేదు. రావు జాడే లేదు రుక్కు బిక్క చచ్చిపోయింది. ఆకలీ వేస్తూంది. తింటే నోటికిపోదు. ఒకే భయం...ఆరాటం....

రాత్రి పదింటికి కాబోలు, రావు తలుపు తట్టాడు. తలుపు తీసి, 'మంచినీళ్లు కావాలా?—' అని అడిగింది, రుక్కు. రావు మాటాడలే.

'ఇంత ఆలస్య మయిదేం?—'

'పనుంది.' అంతకు మించి మాటాడలే. తినీ తిననట్టు నాలుగు మెతుకులు నోట్లో వేసుకున్నాడు. పడుకున్నాడు.

రావు సంగతంతా అయోమయంగా వుంది, రుక్కుకి.

* * *

మర్నాడు సాయంత్రం—ఐదింటికల్లా మేడమీద కాపలా కాసింది. ఓ పావుగంట కల్లా—అదుగో రావు—రావే. అల్లంత దూరాన ఆ మేడలోకే వెళుతున్నాడు. అవును. సందేహం లేదు. ఆ టెరిలిన్ పాంటూ, చారలచొక్కా, నొక్కులజుత్తూ, ఆ చేతిసంచీ, అతను రావే. మరెవరూ కాదు.

రాత్రి పదింటికి ఇంటికి వచ్చాడు, రావు.

'ఏమిటీ మీ వరసా?—రోజూ మరీ పదయితేనేగాని రాకపోవటం?—ఇదేమీ బాగా లేదు. పొద్దుట్నుంచీ నాకేమీ తోచక చస్తున్నా.'

'నీ కోసమని అవతల పనులు మానుకో మంటావా?—' కరుగ్గా అడిగాడు రావు.

'అబ్బో ఏమిటంత రాచకార్యాలూ?—' చురుగ్గా చూసింది రుక్కు.

'ఏం?—నీ కవన్నీ చెప్పాలా?—' కనుబొమలు ముడివేశాడు రావు.

'వద్దు లెండి, ఊరికే అడిగాను. మీరు అయిదింటికే ఆ వీధి మొగిని కనబడ్డారంటేనూ....'

'ఎవరూ?—ఎవరా అన్నది?—' రావు దృష్టి చాలాదూరం పోయింది.

'ఎవరైతే నేంలెండి.'

'ఎవరన్నారో చెప్పు ముందు'


'నేనే నా కళ్లతో చూశా. మేడమీది నించి.'

'అయితే అన్నీ డిటెక్టు చేస్తున్నావన్న మాట. ఏం?—'

'ఆ మాటకేంగాని మీరు రోజూ ఇలా ఆలస్యంగా వస్తేమాత్రం...'

'ఏం?—ఏంచేస్తావేం?—మీవాళ్లింటికి పోతావా?—'

'పోను'



## లిట్ క్విజ్ నెం. 42 – 18 క్లూలు

1. ఆచారానుసారం మానవుడు ఏమి చేసినా అది పరివర్తన / నిర్ణయం కానేరదు.

2. ఏ దర్శనమైనా మహత్యపూర్ణ మరియు నిజమైన ప్రక్రియారూపంలో ప్రేమ మరియు సృజనశీలత ముఖ్యమని సమ్మతింపక వివరింపకయున్నయెడల విశ్వాసనీయం / ప్రశంసనీయం కానేరదు.

3. మనం దైవీ / దయాళు సహజ ప్రేరణలో పరిపూర్ణులం; కాని అనాథులం మరియు చుక్కాని రహితులం.

4. ప్రభావం / సంఖ్యలు లేని యథార్థాలు జ్ఞానముయొక్క సర్వస్వములు కానేరవు.

5. ప్రయత్నం / ఉత్సాహం లేనిదే ఏ ఘన కార్యమైనా ఎన్నడు / సిద్ధించి యుండలేదు.

6. కాల మహత్తు మరియు పరివర్తనా బోధ మానవఅస్తిత్వం/అనుభవంలోసమ్మిళితమైయున్నవి.

7. ఇతరుల విఫలతల / దౌర్బల్య ప్రతిబింబమును కనపరచే బూటకపు అద్దంలో లోకులు తమను చూచుకొన ఇచ్ఛగింతురు.

8. మనం పరమాత్మ బదులు దేవతలు / వస్తువులయందు ఆధారపడి యున్నాము గనుక ప్రపంచంలో ఇంత నిరాశ ఏర్పడియున్నది.

9. ఘనత / ఐక్యతయొక్క అభ్యాసక దృష్టిలో గాకుండా నైతికశిక్ష అసంభవం.

10. మానవత / నైతికత మేలుకు ప్రతి ప్రేమ గాకపోయినయెడల అది శూన్యం.

11. ప్రకృతియందు ఏదిన్ని స్థిరమైనది లేక పూర్ణమైనది / శుద్ధమైనదిలేదు. మరియు వికాస క్రమంలో ప్రతి గర్భకోశమందును స్వయం విధ్వంసక క్రిములున్నవి.

12. సమాజసేవ మోక్ష మార్గమైయున్నది. మరియు పరంపరాగత ధార్మిక ఆచారం / దురాగ్రహం కేవల వ్యాపక అజ్ఞానం అయియున్నది.

13. మానవుడు తన మూల్యంపట్ల, తన సదాచారంపట్ల, తన కళ మరియు తన సౌందర్య బోధపట్ల తన సామాజిక మరియు ఆర్థికసృష్టి మరియు తన ధర్మంపట్ల వ్యవహారపూర్ణ / వైజ్ఞానిక దృష్టి నుంచవలెను.

14. వివేక పూర్వ విశ్వాస సృజనశీల బౌద్ధిక మరియు భావనాత్మక క్రియలో ప్రతిబింబితమై / దృఢమూలమైయున్నది.

15. సంవేదన / స్థిరత మరియు లచిలాపన ఈ రెండు విశేష గుణముల సహయోగం లేనిదే జీవనం మనకు తెలిసినట్లు అభివృద్ధిగాంచనేరదు. మరియు కళ / కూడ అంతే.

16. న్యాయం, ప్రేమ మరియు సేవ / సహనశీలతా భావన నిజమైన సంపన్నత మరియు శాంతికి మూలములు.

17. ప్రపంచమంతటిలో నిష్కపట అజ్ఞానం మరియు మనస్ఫూ దాస్యభావం/మూర్ఖతను మించిన ప్రమాదకరమైన దింకేమీలేదు.

18. భావ ప్రేరితం కానిది / కృత్రిమమైనది అయినప్పుడు కళ నిష్ఫలితమౌతుంది. మరియు జీవనానందం శుష్కించిపోతుంది.

## No. 42: 18 CLUES

1. He who does anything because it is the custom, makes no **Change / Choice**.
2. Probably no philosophy can be **Credible / Creditable** which does not recognize and explain the possibility of love and creativity as important and real phenomena.
3. We are full of **Divine / Humane** instincts, but adrift and rudderless.
4. Facts without **Effects / Figures** are no longer the be-all and end-all of knowledge.
5. Nothing great was ever achieved without **Endeavour / Enthusiasm**.
6. The sense of time and perception of change are inextricably linked in human **Existence / Experience**.
7. Men love to see themselves in the false looking glass of other men's **Failings / Frailties**.
8. There is so much frustration in the world because we have relied on **Gods / Goods** rather than God.
9. Moral education is impossible apart from the habitual vision of **Greatness / Oneness**.
10. If **Humanity / Morality** is not a love of goodness it is nothing.
11. Nothing is permanent or **Perfect / Pure** in nature and every stage in the course of evolution has within its womb the germs of its own destruction.
12. Social service is the way to salvation, and traditional religious **Practices / Prejudices** are but mass ignorance.
13. Man must take a **Pragmatic / Scientific** look at his values, at his ethics, at his art and Aesthetics, at his social and economic organization, and at his religion.
14. Rational faith is **Reflected / Rooted** in productive intellectual and emotional activity.
15. Without the collaborarion of these two characteristics, **Sensibility / Stability** and elasticity, life as we know it could not proceed: neither could art.
16. Justice, love, and the spirit of **Service / Tolerance** are the foundation of true prosperity and peace.
17. Nothing in all the world is more dangerous than sincere ignorance and conscientious **Servility / Stupidity**.
18. Art becomes sterile and the joy of life withers when they become **Unemotional / Unnatural**.

**గమనిక:** పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్ క్విజ్ సీక్రెట్లో ప్రచురింపబడును.

## రుక్కు–చిన్నచిక్కు

'విడాకు లిస్తావా ?—'

'ఉహుఁ—'

'మరేం చేస్తావ్?—'

'నేనిప్పుడెలా బాధపడుతున్నానో...'

'నలుగురితోనూ చెప్పి నాకు గడ్డెట్టిస్తావా?—నన్ను వీధికీడుస్తావా ?—'

'ఉహుఁ—మీరూ ఇలాగే నాలాగే బాధపడవలసి వస్తుంది.'

'శాపనార్థాలెడుతున్నావా?—'

'నేనేం దేవతనికాదు'

'నువ్వు దేవతవయినా దెయ్యానివయినా, ఇదిగో ఇలా చూడూ—నాకేం భయంలే. నువ్వు నన్నేం చెయ్యలేవ్. ఇవాళ నువ్వు వచ్చావని నా స్నేహితుల్ని, క్లబ్బుల్ని వదులుకోమంటావా?—' దురుసుగా దూకుడుగా కసిరిగొట్టాడు, రావు.

ఆ రాత్రి తిండేనా తినకుండా పడుకున్నాడు. తలగడాలో ముఖం కుక్కుకుని కుమిలి కుమిలి ఏడ్చింది, రుక్కు.

* * *

వసంతశోభతో ఉగాదిపండగ వచ్చింది. అందరిచేతా షడ్రుచులతో ఉగాది పచ్చడి తినిపించినది. రుక్కుతోమాత్రం ఒకానొక రహస్యం చెప్పింది.

రావు పొద్దున్నే ఎక్కడికో బయల్దేరాడు.

'నా దొక్కమాట వినండి. ఇవాళ ఉగాది పండగ. పచ్చడి తినకుండా ఏపనీ చెయ్యకూడదు. ఎక్కడికీ వెళ్ళకూడదు. ఇదిగో— ఈ పచ్చడి కొస్త తీసుకోండి' వెండిగిన్నెతో పచ్చడీ, చెంచా అందించింది.

ఒక్కచెంచాడు నోట్లో వేసుకుంటూనే ఒక్కలొట్ట వేశాడు. 'అబ్బా, ఏవిటిదీ?—పులుపుగొడ్డు. చేదు కషాయం. కారంముద్ద, నీ మొహం. నీకసలు ఉగాది పచ్చడి చెయ్యటమే రాదు' విసుక్కున్నాడు.

ఈ విసుగులు రుక్కుకి మామూలే. ఖాతరు చెయ్యలే. 'వీధిలోకెళ్ళే మగాళ్ళు నవరుచులూ చూస్తూంటారు. వాటి ముందు మీకివేం నచ్చుతాయిలెండి.' అంది. అంతే.

రావుకి ఈ మాట సూటిగా తగిలింది. గిరుక్కున తిరిగాడు. రుక్కుకేసి చురుక్కున చూశాడు. గర్వంగా మెట్లు దిగి వెళ్ళిపోయాడు.

* * *

పొద్దెక్కింది. రావు కళ్ళు నులుముకుంటూ లేచాడు. ఎదురుగ్గా—రుక్కూ. వరగదువున పచ్చి మామిడికాయ ముక్కలు—ఉప్పులో అద్దుకు తింటూంది. రావు మళ్ళీ కళ్ళు నులుముకుని చూశాడు. పరుక్కు పరుక్కుమని ఫలహారం చేస్తోంది—రుక్కూ. అట్టే ఆలోచనలో పడ్డాడు రావు.

దొడ్లో రావు స్నానం చేస్తూవుండగా—బాత్‌రూంలో రుక్కూ డోక్కుంటోంది. రావుకిదేమీ పాలుపోలే! —

'వంటో బాగాలేదా?'—అడిగాడు.

'బాగానే ఉండి'

'మరి తిరిక్కూమని డోక్కుంటున్నావేం?—'

'అది అంతే లెండి'

'నాకు అర్థం కావటంలే—'

'బాగానే వుంది. ఇంకా విడమరచి ఏం చెప్పనూ?—ఛ—ఛూ—' అంటూ సిగ్గుపడింది, రుక్కూ.

రావుకి అన్నం సయించలే. చెయి కడుక్కుంటూ ఏదో లెక్కచూసుకుంటున్నాడు.

'ఏవిటే వడ్డీ లెక్కలు కడుతున్నారూ?—'

'ఇంకా మీకు విసరంగా చెప్పాలా?—మన పెళ్ళయి ఎన్నాళ్ళయింది?—'

'మూణ్నెల్లు'

'మరి ఏకేప్పుడు ఏదో నెల అంటున్నారూ...నువ్వు...నువ్వు...' పళ్ళు పటపట కొరికాడు.

# రుక్కూ—చిన్నచిక్కూ

'ఆగండాగండి—ఎంత మగవారయినా మరీ అంత దూకుడు పనికిరాదు. కాస్త తమాయించండి. ఆ రంగుంమేడలో ఉంటున్న వెధవావిడకే తొమ్మిదినెలలకిగాదా తొమ్మిది రోజులుట. ఇంకా పెళ్ళీ పెటాకులూ ఏమీ లేకుండానే ఆవిడ చెల్లెళ్ళు ఓపలేకుండా ఉన్నారుట. ఇక వీరితో నిష్టపంగా కాపరం చేసుకుంటున్న నాకు ఇందులో తప్పేమిటో తెలీటం లేదు...'

రావు ముఖాన కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

* * *

రావు ముఖంవాడి వత్తైవుంది. తిండీ—తిప్పలు సరిగాలేక, మనోవేదనతో మరింత నీరసించిపోయాడు. ఎప్పుడూ తన గదిలోనే ఏదో ఆలోచిస్తూ వుంటాడు, ఇదే అతని దైనందిన కార్యక్రమం. ఇది వరకటిలా కాదు. ఇప్పుడు కళ్ళబ్బ ముఖమే చూడటం లేదు. స్నేహితులమాట ఎత్తటం లేదు. ఎవరేనా పలకరించినా ముఖం దించేసుకుంటాడు. అతని దోవే అతనిది. ఆఫీసూ, ఇల్లూ, తనగదీ, తన ఆలోచనా—ఇదేలోకం. ఇదే అతని ధోరణి.

రుక్కూ ఎప్పటిలాగా ఖులాసాగానే వుంటూంది. పతి దేవుడికి ఎప్పటిలాగా అన్నీ అమర్చిపెడుతూనే వుంది. మాటాడిస్తే మాటాడుతుంది. లేకపోతే అదీలేదు.

* * *



వెరిగా... అర్ధరాత్రి. వీధిలో జన సంచారం అప్పుడు లేదు. గజగజలాడించే ఆ చలిలో ప్రతి జీవుడూ ఏదో ఓ పంచని ఆశ్రయించింది. పళ్ళుమరచి నిద్దరోతోంది.

కాని రావూ?—బయట మంచం వేసుకు పడుకున్నాడు.

కృష్ణపక్షం. చంద్రుడు నైటు బల్బు కంటె అతినీరసంగా వెలుగుతున్నాడు. నక్షత్రాలు దీనంగా చూస్తున్నాయ్. ఈదురు గాలి హోరుమంటూ భయంకరంగా ఉంది.

ఎంత ప్రయత్నించినా — నిద్రపట్టక రావు మనస్సులో బాధను నెమరు వేసుకుంటున్నాడు.

టప్ !— ఉలిక్కి పడ్డాడు—రావు !—ఏవిటది ?

ఏదో కవరు !— ఎక్కడ్నించి ?—ఎవరో?—చుట్టూ టార్చివేసి చూశాడు. పిట్ట అలికిడి లేదు. వళ్ళంతా చెమటలు. నోరెండిపోయింది. నాలికతడి ఆరిపోయింది. వణుకుతున్న చేతులతో కవరందుకున్నాడు. కవరు తెరిచేవుంది. లోపం ఏదో కాయితం!

టార్చి వెలుగులో చూశాడు :

'శ్రీ నారికి—మీ రింత పిరికి వారనుకోలేదు. నాకే జాలేస్తోంది. పాపం !—మీరు ఓడిపోయినందుకు ఇదే నా సానుభూతి.

ముత్యంగా మూడు రోజులపాటు మీకే శిక్ష చాలు. నాకూ చాలు. వీరాకే శిక్ష విధించక తప్పలేదు. నన్ను క్షమించండి.

ఒకే ఒక్క రోజు నాటకానికే మీ కీలా జడుసుకుంటారనుకోలేదు. మీ మొండి ధైర్యం, బుకాయింపులూ, విసుగులూ... అవన్నీ ఎందుకులెండి, తవ్వటం ?—

ఇక—అసలు సంగతి.—

నాకు నెలా లేదు. తప్పటమూ లేదు. అంతా ఉత్తనాటకం. పచ్చి మామిడికాయ చెప్పింది నాకీ ఉపాయం. అయినా—పతి దేవుని పొత్తులేకుండా... అదెట్లు సాధ్యమవ్వవినా ?—

* * *

—అంతే ఆ పైని మరి ఉత్తరం చదవలేదు, రావు.

ఉన్న పళంగా లేచి ఇంటోకి వెళ్ళాడు. తలుపులు రెండూ కలుసుకున్నాయ్!—